# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356


శుక్రవారం 20-02-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 170 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

## నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...



- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చుడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యంర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ,

మిగతాది 2లో

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం**



మిగతాది 2లో

విశాఖపట్నం,ఫిబ్రవరి18: దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట



- పటిష్టంగా చెత్తసేకరణ పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశు భ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు.

2లో

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు

- మున్సిపల్ శాఖ రెండు కీలక బిల్లులకు అసెంబ్లీ ఆమోదం
- భవన నిర్మాణ ఖాళీ స్థలం పన్ను 50 శాతం తగ్గింపు
- నిర్మాణ రంగంలో పారదర్శకతకు ప్రభుత్వ నిర్ణయం
- మున్సిపల్ చట్టాల్లో లెప్రసీ పదం తొలగింపు
- వివక్ష లేకుండా కుష్టు వ్యాధి బాధితులకు ఊరట



మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు కీలక సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. ఖాళీ స్థలం పన్నును సగానికి తగ్గించే బిల్లు, మున్సిపల్ చట్టాల్లో లెప్రసీ పదాన్ని తొలగిస్తూ తీసుకొచ్చిన సవరణ బిల్లులను మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. స్వల్ప చర్చ అనంతరం శాసనసభ వీటిని ఆమోదించింది. మున్సిపల్ శాఖలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రోత్సహించేలా

2లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,

2లో

# అసెంబ్లీ ఆవరణలో 12 చేనేత స్టాళ్లు



- ఆప్కో ఆధ్వర్యంలో నేటి నుండి వస్త్ర విక్రయాలు
- నేతన్నలకు ఆర్థిక భరోసాయే ప్రభుత్వ ధ్యేయం
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు నిర్వహణ
- వివిధ ప్రాంతాల ప్రఖ్యాత పట్టు చీరలు అందుబాటు

2లో

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం



2లో

- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

- పర్యాటకులను ఆకర్షించేలా మార్కెటింగ్ వ్యూహాలు
- రాబోయే ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి
- తక్కువ బడ్జెట్‌తో సోషల్ మీడియాలో ప్రచారం
- జర్మనీ ఐటీబీ బెర్లిన్ సదస్సుకు సిద్ధం కావాలి
- ముందస్తు కర్టెన్ రైజర్ల ద్వారా ప్రజల్లోకి ఉత్సవాలు



2లో

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో పర్యాటక మార్కెటింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రచారం, ఈవెంట్స్, ఉత్సవాలు, ప్రకటనలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల నిర్వహించిన విశాఖ ఉత్సవ్, అరకు, గండికోట, ఫ్లెమింగో, కొండవీడు, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపును మంత్రి సమీక్షించారు.

# ఫ్లైట్ టికెట్టూ నాదే.. మ్యాచ్ టికెట్టూ నాదే: మంత్రి లోకేశ్ కౌంటర్



అమరావతి: ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ (చీఝతీఝ రాశీనివంస్త్ర) స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు.

**బొత్స పట్టుకోల్పోయారు**

శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## కనపడని ఎప్‌స్టీన్‌ల మాటేమిటి?

కనీవినీ ఎరుగని అకృత్యాలకు పాల్పడ్డ జెఫ్రీ ఎడ్వర్డ్ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అన్ని ఫైళ్లను విడుదల చేశామని అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించిన రెండు రోజుల్లోనే తాను నిర్దోషి అన్న విషయం రుజువయిందని, ఆ నేరస్థుడితో తనకు ఎలాంటి సంబంధాలు లేవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఫైళ్లలో ట్రంప్ పేరు 38వేల సార్లు ప్రస్తావితమయినప్పటికీ, వాటిలో పేర్లు దొర్లినంత మాత్రాన అందరికీ ఎప్‌స్టీన్ ఘోర కృత్యాలతో సంబంధం ఉన్నట్లు కాదని కూడా అమెరికా న్యాయశాఖ ప్రకటించింది. ఎప్‌స్టీన్ ఈ--మెయిల్స్‌లో ఉన్నవారి పేర్లపై, ఇంటర్నెట్‌లో వస్తున్న రకరకాల ఫోటోలపై మరికొంత కాలం సోషల్ మీడియాలో అనేకానేక వదంతులు రావచ్చు కాని అమెరికానే కాకుండా ఎన్నో దేశాలను కుదిపివేసిన ఎప్‌స్టీన్ ఉదంతానికి తెరదించే ప్రయత్నం చాలా బలంగా జరుగుతోంది. నిజానికి 2019లో ఎప్‌స్టీన్ అమెరికా జైలులో శవమయి తేలినప్పుడే అతడి నేరాలకు మసిపూసి మారేడుకాయ చేసే ఘట్టంలో ఒక ప్రధాన అంకం ముగిసినట్లయింది. అమెరికా ప్రధాన పార్టీల అగ్రనాయకులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులకు ఎప్‌స్టీన్‌తో ఉన్న సంబంధాల విషయమై తామిక ప్రకటించాల్సింది ఏమీ లేదని అమెరికా న్యాయ శాఖ చెప్పడంతో అనేకమంది ఊపిరి పీల్చుకునే ఉంటారు. పైకి మర్యాదగా కనిపించే ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోని డొల్లతనం, రాజకీయ వ్యవస్థల్లోని మురికి ఉబికి బయటకు వచ్చి తమను ముంచేయడాన్ని వారెలా ఆహ్వానిస్తారు?ఎప్‌స్టీన్ పైళ్లు బయటపడితే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వానికీ ముప్పు వాటిల్లవచ్చని ఆయన ప్రత్యర్థులు అనేకమంది భావించారు. అయితే అది టీ కప్పులో తుఫానుగానే తేలిపోయింది.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

అమరావతి,ఫిబ్రవరి18 టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి
చట్ట సవరణ చేస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి వివిధ సంఘాల వినతులను పరిగణనలోకి తీసుకుని బిల్డర్లను ప్రోత్సహించడం, భవన నిర్మాణ రంగంలో పారదర్శకత తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల్లో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు.భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్ను విధించడం వల్ల బిల్డర్లు, డెవలపర్స్ పై అదనపు ఆర్థిక భారం పడుతుందనే ఉద్దేశంతో ఈ పన్నును 50 శాతానికి తగ్గిస్తూ చట్ట సవరణ చేశామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతి పొందినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే వరకు లేదా భవనం పూర్తయిన తేదీ లేదా అనుమతి చెల్లుబాటు ముగిసే వరకు ఖాళీ స్థలం పన్నులో 50 శాతం చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. దీనివల్ల నిర్మాణ వ్యయ భారం తగ్గుతుందన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కుష్టు వ్యాధి బాధితుల పట్ల వివక్ష లేకుండా చూసేందుకు చట్టంలో సవరణ చేసినట్లు మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. లెప్రసీ అంటువ్యాధి కాదని, అందుకే చట్టాల్లో ఉన్న ఆ పదాన్ని తొలగిస్తున్నట్లు తెలిపారు. అంటువ్యాధుల విషయంలో ప్రభుత్వ అవసరాన్ని బట్టి ఎప్పుడైనా నిర్ణయం తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు.

# అసెంబ్లీ ఆవరణలో 12 చేనేత స్టాళ్లు

మొదటిపేజీ తరువాయి
కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచే లక్ష్యంతో గురువారం నుండి బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు అసెంబ్లీ ఆవరణలో ఆప్కో ఆధ్వర్యంలో 12 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం ఈ స్టాళ్లను పరిశీలించిన మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా తయారవుతున్న ప్రఖ్యాత ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.
పొందూరు షర్టు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులు ఈ స్టాళ్లలో విక్రయించనున్నారు. సమావేశాలకు వచ్చే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, కార్యకర్తలు వీటిని కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. చేనేత వినియోగం పెంచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖుల చిత్రాలతో కూడిన ఫోటో స్టాల్ను కూడా ఏర్పాటు చేశారు. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలంతా వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించాలని మంత్రి సవిత కోరారు.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

మొదటిపేజీ తరువాయి
రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో
పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి
సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

మొదటిపేజీ తరువాయి
తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని, పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్‌ను వైరల్ చేయాలని సూచించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే 'ఐటీబీ బెర్లిన్' సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని ఆదేశించారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగా 'కర్టెన్ రైజర్స్' ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి తెలిపారు. సమావేశంలో అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, విశ్వనాథన్, పద్మారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి



ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

మొదటిపేజీ తరువాయి
నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటిపేజీ తరువాయి
నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్
ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు.రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ుతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

- జిల్లాలో ఎరువులకు కొరత లేదు
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తంగళ్ళపల్లిలోని ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 19 తంగళ్ళపల్లి,

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు..తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి.. రిజిస్టర్లు పరిశీలించారు. యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు, ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు.



అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో ఈ నెల 1 వ తేదీ నుంచి ఈరోజు వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. 79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.పరిశీలనలో ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు ముహూర్తం ఫిక్స్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19

సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు.మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం



యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.పెండింగ్ హామీల అమలుకు నిధుల కేటాయింపు అధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో... ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2, 500 .. అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన ప్రకటన ఉండే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా.. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది.బి ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పథకాల అమలు పైన ప్రకటన ఉంటుందని భావించారు. అయితే, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయింది. త్వరలో జెడ్పీ ఎన్నికలతో పాటుగా మూడు కార్పోరేషన్లు గా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో... సంక్షేమంతో పాటుగా పెండింగ్ హామీల అమలు పైన బడ్జెట్ లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యం లో బడ్జెట్ పైన రాజకీయంగానూ ఆసక్తి నెలకొంది.

# పొన్నలపల్లె లో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..

- హాజరైన రాష్ట్ర జిల్లా అధ్యక్షులు
- వివిధ గ్రామాల సర్పంచులు హాజరు..
- సర్పంచ్ పొన్నాల మహేష్ ఆధ్వర్యంలో..

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లే గ్రామంలో నూతనంగా గురువారం రోజు చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా నూతన సర్పంచ్ పొన్నాల మహేష్, మున్నూరు కాపుపటేల్ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, మున్నూరు కాపు పటేల్ జిల్లా అధ్యక్షులు, బొప్పా దేవయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వివిధ గ్రామాల సర్పంచ్ ల చేతి మీదగా పూల మాలలు వేసి విగ్రహ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని అంకితం చేసినటువంటి చత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యం యొక్క రాజులకు వ్యతిరేకంగా హిందూ ఔన్నత్యాన్ని పెంచే క్రమంలో తన జీవితాన్ని అంకితం చేసినటువంటి వీరుడు సూరడు చత్రపతి శివాజీ అని ఆయన విగ్రహాన్ని పొన్నాలపల్లె లో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ధర్మాన్ని రక్షించే ఒక యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు, సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకారం ఉండాలని పొన్నాలపల్లే చిన్న గ్రామమైన ఐక్యంగా ఉంటామని దీనికి అందరి సహకారం ఉంచాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జాతీయ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా మున్నూరు కాపు



అధ్యక్షులు బొప్పా దేవయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు, రెడ్డబోయిన గోపి, ఎంపీడీవో రాజేందర్ ఏపీవో అరుణ, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్, మునురు కాపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం మల్లయ్య,దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు నంది కిషన్, పెద్ద బోనాల మున్నూరు కాపు అధ్యక్షులు తోట శంకర్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు మండల ప్రజలు బిజెపి నాయకులు పొన్నాలపల్లే గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# నర్మల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ...

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ369 జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి జరపడం జరిగింది అదేవిధంగా గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజబోయిన అర్చన ఆంజనేయులు మరియు ఉపసర్పంచ్ సుదర్శన్ వార్డు సభ్యులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు పి మహేష్ సిహెచ్ రాజు ఏ రాజు సిహెచ్ నవీన్ కె స్వామి డి హరీష్ ఆర్ మహేందర్ పి బాలలక్ష్మి ఏ అనిల్ జి సుదర్శన్ డి రాజు డి రాజేందర్ పి సంజీవ్ ధోని ఏ భాస్కర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# రేబర్తి గ్రామంలో కనువిప్పు కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మద్దూర్ మండల పరిధిలోని రెబర్తి గ్రామంలో మద్దూర్ పోలీసుల ఆధ్వర్యంలో 'కనువిప్పు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల్లో చట్టాలపై అవగాహన కల్పించడం మరియు నేరాల నియంత్రణే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరు ఏఎస్ఐ సదాశివరావు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, వేధింపులు మరియు ఇతర సామాజిక రుగ్మతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎవరైనా విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్స్ సేవలు మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ఏదైనా ఆపద సమయం లో తక్షణమే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఎస్ఐ సదాశివరావు కోరారు.

# శివాజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి.

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ కొమ్ము రవి.



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం ప్రతి యువత కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకునూరు గ్రామ సర్పంచి కొమ్ముర‌వి తెలిపారు.మండలంలోని అకునూర్ గ్రామంలోని అంగడి బజార్ చౌరస్తాలోని చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పాలభిషేకం చేపట్టి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా కొమ్మురవి మాట్లాడుతూ. దేశంలోనే హిందుత్వానికి గుర్తింపు తెచ్చి సంస్కృతి నిర్మాణం లో ఛత్రపతి శివాజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. తల్లి జిజియాబాయి నేర్పిన చరిత్ర పాఠాలతో ధైర్యం, ప్రేమ, ఆత్మీయత లాంటి సద్గుణాలు అలవడ్డాయని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దాయని వివరించారు.

హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన శివాజీ ధైర్యం, తెలివితేటలు, వ్యూహాత్మక నైపుణ్యం కలిగిన నాయకుడని తెలిపారు. మహిళల పట్ల గౌరవం చూపిన మహానుభావుడిగా ఆయనను ప్రజలు ఎప్పటికీ స్మరించుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి బోయిని రాజు,ఉప సర్పంచ్ కదారి పల్లవి -భాస్కర్,వార్డు సభ్యులు, నూనె శేఖర్, సూర అనిత -సంపత్, జూపల్లి కార్తీక్ రెడ్డి , మహమ్మద్ హైమత్, భూమని భాస్కర్, తాటికొండ శేఖర్, తో పాటు ఆటో యూనియన్ సంఘ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన నూతన పాలకవర్గం...

- సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ఏజీ టు బిజీ ఆవరణలో ఉన్న 1,2అంగన్వాడి సెంటర్ లను నూతన సర్పంచ్ మల్లు గారి పద్మ 13,15,16వార్డ్ మెంబర్లు గురువారం రోజు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు నాణ్యత మైన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మతో పాటు వార్డ్ మెంబర్లు సూపర్వైజర్ వనిత టీచర్లు, ప్రశాంతి, సౌజన్య బాలింతలు తల్లిదండ్రులుపాల్గొన్నారు

## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి -19 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

## దమ్మన్నపేట నర్మాల ఆదర్శ పాఠశాలలో బాల బాలికలకు ఆరోగ్య పరిశుభ్రత అవగాహన సదస్సు...

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 గంభీరావుపేట మండల రిపోర్ట్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాల రెసిడెన్షియల్ స్కూల్ దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో ఎన్ఎస్ఎస్ క్యాంపు సందర్భంగా ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రత మరియు ప్రాథమిక చికిత్స కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అలాగే ఎక్సైజ్ ఎస్సై సంతోష్ కుమార్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి తీసుకొని విద్యార్థులు బానిసలు కాకూడదని అలాంటివారికి దూరంగా ఉండాలని అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో చేర్యాల మండలం విద్యార్థుల ప్రతిభ.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడ ( సి డబ్ల్యు ఎస్ ఎన్ స్టేట్ గేమ్స్) లో అండర్-14 లో చేర్యాల మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దమ్మగడ్డ చేర్యాల పాఠశాలకు చెందిన మంగోలు రిత్విక్ జిగ్ జాగ్ గేమ్ లో ద్వితీయ స్థానమును పొందగా, అదే పాఠశాలకు చెందిన భోదాసు మణిదీప్ స్పీడ్ వాక్ లో ప్రథమ స్థానం, ఫ్రాగ్ జంప్ లో తృతీయ స్థానం సాధించారు. విద్యార్థుల పట్టుదల క్రీడా స్ఫూర్తిని చేర్యాల మండల విద్యా వనరుల అధికారి బి. నరేందర్ ఇద్దరు చిన్నారులను అభినందించారు.

## ముస్తఫానగర్ లో చత్రపతి శివాజీ 369 జయంతి ఘనంగా నిర్వహించారు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ బండ సుకన్య దేవయ్య ఉపసర్పంచ్ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ మీడియా మండల ఆర్గనైజర్ ప్రసాదరావు వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ వివిధ పార్టీల నాయకులు ఐలేని నర్సింగరావు కొక్కు రాజం కొక్కు దేవేందర్ బండ దేవయ్య చెరుపల్లి రాజేందర్ ప్రశాంత్ రావు మరియు కూడేలి ప్రవీణ్ యువకులు చిలక అజయ్ అనిల్ వంశీ దోమకొండ సాగర్ దోమకొండ వినయ్ శివంది సంజీవ్ దోమకొండ అనిల్ దోమకొండ అరవింద్ శివంది చింటూ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

## అకాల మరణం చెందిన మిత్రునికి ఆర్థిక సాయం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట్ జిల్లా చేర్యాల మండలం చుంచన్నకోట గ్రామం తమ మిత్రుడు బిగి రామలింగం అనారోగ్య కారణం గా మరణించిన తెలిసిన వారి చిన్ననాటి మిత్రులు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద నరసింహారెడ్డి వడ్లకొండ సంజీవులు లింగంపల్లి బాబు బిగి మహేష్ పండగ మహేష్ పాల్గొనడం జరిగింది.

## కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 19 హైదరాబాద్,



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.
వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు..

## దుబ్బాక చత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులు .

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.,



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం మున్సిపాలిటీ గురువారం ఛత్రపతి శివాజీ369 జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి జరపడం జరిగింది కాంగ్రెస్ పార్టీ వార్డు 14.15.18.20 . కౌన్సిలర్ లు ఐరేణీ అఖిల సాయి తేజ గౌడ్ .తునికి సురేష్.అనంతుల.భాగ్యమ్మ శ్రీరామ్ సరస్వతి మరియు గ్రామస్తులు . పాల్గొన్నారు

## ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్

**మంత్రుల ముఖ్య సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.**



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి

ఈ సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐ సిసి జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్తో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇతర కేబినెట్ మంత్రులు హాజరయ్యారు.

## ఉచిత జ్వాల పథకం గ్యాస్ సిలిండర్ పంపిణీ చిగురు వెంకన్న ఆధ్వర్యంలో



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 ముస్తాబాద్

కొండాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం లో భాగంగా కొండాపూర్ మరియు రామిరెడ్డి పల్లె గ్రామాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ మొదటి విడతలో భాగంగా19 మంజూరు కావడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి ఓబిసి మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి గారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ విడతలవారీగా పంపిణీ కార్యక్రమం ఉంటదని రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డమీద కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమ వ్యక్తం చేశారు. చిగురు వెంకన్న ముదిరాజ్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ గ్రామంలో అరులైన వారు ఇంకెవరైనా ఉంటే వారిని సంప్రదించగలరని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల మహిపాల్ రెడ్డి గారు మరియు గ్రామ ఉపసర్పంచ్ పరశురాములు గారు బూత్ అధ్యక్షులు గంధం అజయ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి పెద్దూరు శ్రవణ్ గౌడ్ ఐలేని అంజిరెడ్డి సుతార్ దేవయ్య సర్దార్ సాయి గుడి కందుల మహేందర్ జైపాల్ రెడ్డి చందు, భరత్ చిగురు నరేష్ బిజెపి సీనియర్ నాయకులు ఈడుగురాళ్ల సురేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసరావు బిజెపి జిల్లా నాయకులు బాద నరేష్ గూడెం ఉపస వెంకట అనసూయ సర్దాని మాలతి శనిగారం అనూష
దండిగల మౌనిక మూడో పెల్లి భవాని పెద్దూరి అవంతిక గంతం ప్రణాళిక
ధర్ర వెన్నెల సిహెచ్ అనిత చిప్పల మానస పల్లెపు పూరిత నైలం లావణ్య సప్న శివరాత్రి పల్లపు అవంతిక సి కాసియా సెలెక్షన్ అయ్యప్ప గీత చిగురు సుమలత తదితరులు పాల్గొన్నారు

## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

మేకార్తి దినపత్రిక ,ఫిబ్రవరి -19 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

## బేల మండల కేంద్రంలో ఘనంగా శివాజీ జయంతి

**- నివాళులు అర్పించిన సామ రూపేష్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 19 ఆదిలాబాద్





ఆదిలాబాద్ జిల్లాలోని బేల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా శివాజీ జయంతికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు హాజరై మరాఠా యోధుడు శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ సేవలు మరువలేనివని ఆయన అన్నారు.17 సంవత్సరాల చిన్న వయస్సులోనే తల్లి జి జి యా బాయి ఆధ్వర్యంలో పోరాటపటిమను పునికిచ్చుకున్న ఆయన ఎన్నడూ కూడా వెనుకడుగు వేయలేదని ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారని ఎందరో మందికి కాకుండా దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాందాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ ఠాక్రే,అవినాష్,ఠాక్రే గంభీర్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవ్ గుండవర్,దంతల వినోద్,ఉప సర్పంచ్ సురేందర్,వార్డ్ మెంబర్లు విజయ్,రాందాస్,జీవన్,మాజీ సర్పంచ్ రూప్ రావు,తేజరావు,మురలీధర్ ఠాక్రే,నాయకులు అవినాష్,గులాబ్,నాయన్,తదితరులు ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న కొత్వాల దంపతులు

**- 1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొత్వాల దంపతులు**
**- అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలుడిని మానవత్వంతో ఆదుకోవాలి**
**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



మేకార్తి దినపత్రిక
పాల్వంచ :పాత పాల్వంచ గ్రామస్థుల ద్వారా బాలుడి కుటుంబానికి 1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొత్వాల దంపతులు.అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాత పాల్వంచకు చెందిన బాలుడు బద్రిని మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 46వ డివిజన్ పాత పాల్వంచకు చెందిన సీతారామరాజు, ప్రమీల దంపతుల కుమారుడు బద్రి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళగా ఇంజక్షన్ వికటించి తీవ్ర అనారోగ్యం పాలవగా, విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతుండగా పాత పాల్వంచలోని కొంత మంది దాతలు మానవత్వంతో 1 లక్షా 53 వేల రూపాయలు సేకరించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం ఈ పైకాన్ని కొత్వాలతోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు బాలుడి తండ్రి సీతారామరాజుకు అందజేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలుడి చికిత్సకు లక్షల రూపాయలు అవసరం వుందని, దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శిరీష, గౌరి, నాగమణి, ఆదిలక్ష్మి, వినయ్, వసుమల్ల సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు

**- రాయవరం మీదుగా కొల్లాపూర్ కు బస్సు నడపాలని విన్నపం**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డిపో మేనేజర్ కు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని సిపిఎం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అచ్చంపేట డిపో నుండి లింగాల, దారారం మరియు రాయవరం మీదుగా కొల్లాపూర్ కు నిలిచిపోయిన బస్సు సర్వీసును పునరుద్ధరించాలని డిపో మేనేజర్కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే సూచనలతో కొన్ని రోజులు బస్సును నడిపారని, నడిపిన బస్సును అకస్మాత్తుగా నిలిపివేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు సర్వీసును నిలిపివేయడంతో గ్రామాల ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి అధిక చార్జీలతో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం ఆగిపోయిన బస్సు సర్వీసును తిరిగి పున ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులతో పాటు లింగాల, దారారం మరియు రాయవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావుకి నివాళు లర్పించిన కొత్తగా ఎన్నికైన 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు



మేకార్తి దినపత్రిక
పెద్దపెల్లి జిల్లా 8వ కాలనీ మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 17వ డివిజన్ కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిచిన “అనుముల స్వరూప రాములు” ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు గారు విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ ఇచ్చి నన్ను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గౌరవ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి, రామగుండం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నగారికి , పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు గారికి నా డివిజన్ ఓటర్ మహాశయులకి కార్మికులకి సబండవర్గాల ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల్లో జరుగుతున్న అభివృద్ధికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అని రాబోయే రోజుల్లో డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్న. ఇట్టి కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ కొండగట్టు దేవస్థానం జక్కుల దామోదర్ రావు, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ సభ్యులు ఐ రెడ్డి సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్,ఐఎన్ టి సి నాయకులు శ్రీనివాస్ అన్న, సీనియర్ నాయకులు లక్ష్మణరావు, బిసి సెల్ నాయకులు మేరుగు రాజేశం, మైనారిటీ సెల్ నాయకులు పాషా భాయ్, ఎస్సీ సెల్ నాయకులు బాదే రాజలింగం, జంపాల్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో అవినీతిపై ప్రభుత్వం ఉక్కుపాదం.. 8 మంది ఇంజినీర్ల సస్పెన్షన్.

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 19 హైదరాబాద్
హైదరాబాద్, ఫిబ్రవరి 19 : దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది.

**అవినీతిపై ఫిర్యాదులు..**
విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

**డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ.**
విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు (ూణజు), అసిస్టెంట్ ఇంజినీర్లు (ూజు), సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

**ప్రభుత్వం కఠిన వైఖరి.**
అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# కాలనీలో సిసి రోడ్లు వేయాలని స్థానికుల విజ్ఞప్తి

**- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని సంబంధిత అధికారులు**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకి చెందిన శ్రీరాంనగర్లో సరైన రోడ్లు లేక స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎన్నో ఏళ్లుగా అదే మట్టి రోడ్ల పైన నడవాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం వస్తే నడవడానికి కూడా వీలు లేకుండా కాలనీ అంతా జలమయమైపోతుందని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక సంబంధిత అధికారులు స్పందించి వెంటనే శ్రీరామ్ నగర్ లో సిసి రోడ్లు వేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జె.ఈ.ఈ. మెయిన్స్ 2026 ఫలితాల లో నందిగామ శ్రీ అక్షర విద్యాసంస్థల విజయ దుందుభి



మేకార్తి దినపత్రిక
ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో జె.ఈ.ఈ. మెయిన్స్ - 2026 ఫలితాలలో నందిగామ శ్రీ అక్షర విద్యాసంస్థలు విజయ దుందుభి మోగించారని శ్రీ అక్షర విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మీడియా కు తెలియజేశారు కంచికచర్ల కు చెందిన సృంగరి నాగ బృంద శ్రీ 98.92% తో తమ కళాశాల మొదటి స్థానం సాధించగ పెనుగంచిప్రోలు కు చెందిన నూతలపాటి వాహ్నిత 97.52% తో కళాశాల రెండవ స్థానం సాధించారని చందర్లపాడు మండలం వెలది కొత్త పాలెం గ్రామానికి చెందిన కొల్లి అభినవ్ సాయి 97.07 % తో కళాశాల మూడవ స్థానం సాధించగ నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన గరిమిడి లక్ష్మీ గణేష్ 96.71 % తో నాలుగవ స్థానం సాధించారని అన్నారు

# భూ సేకరణ వేగవంతం చేసి పూర్తి పునరావాసం కలిగించాలి.

**- గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆదేశాలు**




మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూసేకరణ వేగవంతం చేసి పూర్తి పునరావసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల ముంపు గ్రామాల్లో భూ సేకరణ వేగవంతం చేయాలని బుధవారం కలెక్టర్ బాధావత్ సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పురోగతి, నిర్వాసితుల కు పరిహారం చెల్లింపు స్థితి మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీలా నిర్మాణ పనులు అదేవిధంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మార్లపాడు తాండ కేశవతాండ గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్హెచ్ఆర్సీ ఉక్కుపాదం... రాష్ట్రాలకు ఆదేశాలు

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి

**- ఎన్హెచ్ఆర్సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం**
**- వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం**
**- రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్హెచ్ఆర్సీ**




ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టి. ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయమని వెల్లడి తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్హెచ్ఆర్సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది.ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్హెచ్ఆర్సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో ‘నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్హెచ్ఆర్సీ)’ పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు ‘స్టేట్ చైర్మన్’గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది.ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్హెచ్ఆర్సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది.ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్హెచ్ఆర్సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# రామచంద్రపురం గ్రామంలో హనుమాన్ టెంపుల్ నిర్మాణ కొరకు మాగంటి శ్రీనివాసరావు ధర్మకర్తకు వినతి



మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి మండలం శివాలయ ధర్మకర్త మాగంటి శ్రీనివాస్ రావు ని జూలూరుపాడు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన భక్తులు మర్యాదపూర్వకంగా కలిసి మా గ్రామంలో నూతనంగా హనుమాన్ టెంపుల్ నిర్మించాలని ఆయనకు విన్నవించుకున్నాము అతి త్వరలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు అంతేకాకుండా మండలంలో దాతల కోసం ఎదురుచూస్తున్న రామచంద్రపురం గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కో సీతా కుమారి, మలకమ్ రాములు, ముక్తి గాంధీ, గుర్రం మల్లయ్య, రవి, పూనమ్ లక్ష్మి, జారేకృష్ణవేణి, ధనమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

### సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్


2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.

## చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




### అక్కినేని ప్రేమాభిషేకానికి

## 45 ఏళ్లు పూర్తి

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక్ సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది.



## అలియాకు బాఫ్టా గౌరవం

ప్రముఖ బాలీవుడ్ కథానాయిక అలియా భట్‌కు మరోసారి అంతర్జాతీయ గౌరవం దక్కింది. బాఫ్టా(బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) 79వ ఎడిషన్ పురస్కారాలను అందించే ప్రెజెంటర్ల జాబితాను ప్రకటించింది. అందులో మన దేశం నుంచి బాలీవుడ్ కథానాయిక అలియా భట్ పాల్గొననున్నారు. గతంలో ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణెలకు ఈ గౌరవం దక్కింది. ఈ వేడుక.. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో ఫిబ్రవరి 22న జరగనుంది. బాఫ్టా అవార్డుల నామినేషన్‌లలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగం నుంచి మణిపురి చిత్రం 'బూంగ్' నామినేట్ అయింది. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే బూంగ్ అనే బాలుడి కథాంశంతో తెరకెక్కిందీ చిత్రం. దీంతో దర్శకురాలు లక్ష్మీ ప్రియదేవి కూడా ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఈ సినిమాని ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని తదితరులు సంయుక్తంగా నిర్మించారు.

### అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది.



ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

## బాలీవుడ్ వైపు తొలి అడుగు?

గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణి, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం రుక్మిణి ఖాతాలో 'టాక్సిక్'తో పాటు పలు చిత్రాలున్నాయి.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com